మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 133
పేజీలు : 3

శుక్రవారం 05.12.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## భూరికార్డుల ఏడీ నివాసంలో ఏసీబీ సోదాలు

**టి మీడియా ,డిసెంబర్ 4 ,హైదరాబాద్:**

రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్శ్రీనివాసులు నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. శ్రీనివాసులు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో ఆయన నివాసంతో పాటు మొత్తం ఆరు చోట్ల ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఏడీ శ్రీనివాసులు సోదరుడు, బంధువుల ఇళ్లలోనూ ఏసీబీ దాడులు చేస్తోంది. మహబూబ్ నగర్, బాలానగర్ ప్రాంతాల్లోనూ ఏసీబీ సోదాలునిర్వహిస్తోంది. ఈ సోదాల్లో శ్రీనివాస్ భారీగా అక్రమాస్తులు సంపాదించినట్లు గుర్తించారు. శ్రీనివాస్ పలుచోట్ల షెల్ కంపెనీలు ఏర్పాటు చేసినట్లు ఏసీబీ భావిస్తోంది. శ్రీనివాస్ కు సంబంధించి మహబూబ్ నగర్ లో రైల్ మిల్లు ఉన్నట్లు గుర్తించారు.

## భారత గడ్డపై అడుగుపెట్టిన పుతిన్

- మోదీ ఘనస్వాగతం



**టీ మీడియా,డిశంబర్ 4,ఢిల్లీ బ్యూరో:**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీలోని పాలం ఎయిర్‌పోర్ట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పుతిన్‌కు ఘన స్వాగతం పలికారు. పుతిన్ రెండు రోజుల పాటు మన దేశంలో పర్యటించనున్నారు. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం. పుతిన్‌తో పాటు కీలక శాఖల మంత్రులు ఇండియాకు వచ్చారు. వాణిజ్యం, రక్షణ, ఇతర రంగాల్లోనూ పలు ఒప్పందాలకు పుతిన్-మోదీ శ్రీకారం చుట్టనున్నారు. 10 ఒప్పందాలు ప్రభుత్వాల మధ్య జరుగుతాయి. 15కు పైగా ఒప్పందాలు వాణిజ్య- వాణిజ్యేతర సంస్థల మధ్య కుదురనున్నాయి. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశాలపై సమగ్ర చర్చలు జరగనున్నాయి. ఐక్యరాజ్యసమితి, 2026లో భారత్ అధ్యక్షత వహించే బ్రిక్స్ అంశాలపై మోదీ- పుతిన్ చర్చిస్తారు. ఎస్-400 మిస్సైల్ సిస్టమ్‌ల అదనపు డెలివరీ సు-57 స్టెల్త్ ఫైటర్ జెట్ల కొనుగోళ్లు, %వా%-500 అడ్వాన్స్‌డ్ ఎయిర్ డిఫెన్స్ షీల్డ్ వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఎస్-400 ఒప్పందంలో ఇప్పటివరకు మూడు స్క్వాడ్రన్‌లు డెలివరీ అయ్యాయి. మిగిలిన రెండు స్క్వాడ్రన్‌ల డెలివరీని వేగవంతం చేయాలని భారత్ కోరుతోంది.సు-57-57 ఫైటర్ జెట్‌లపైనా చర్చ జరగనుంది. అమెరికాకు చెందిన %ఖీ%-35 ఫైటర్ జెట్ కంటే %ాబ%-57 తక్కువ ధరకు లభిస్తుంది. భారత్‌లోనే తయారీ, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేయాలన్న అంశంపై ప్రధాని మోదీ, పుతిన్ మధ్య చర్చల తర్వాత క్లారిటీ రానుంది. ఎస్-500 సిస్టమ్ భారత్ ఎయిర్ డిఫెన్స్‌ను మరింత బలోపేతం చేస్తుంది. ఇది బాలిస్టిక్ మిస్సైళ్లను సైతం గాల్లోనే పసిగట్టి ధ్వంసం చేయగలదు.ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని కొనసాగిస్తున్న రష్యాపై ఇప్పటికే ఆంక్షలు విధిస్తున్న అమెరికా.. ఆ దేశం నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పైనా సుంకాల మోత మోగిస్తోంది. ఈ క్రమంలో పుతిన్.. ఇండియా పర్యటనపై అగ్రరాజ్యం ఎలా రియాక్ట్ అవుతుందనేది ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఈ పర్యటన మరింత ముందుకు తీసుకెళ్తుందని భావిస్తున్నారు. ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామాల నేపథ్యంలో జరుగుతున్న ఈ భేటీపై ప్రపంచ దేశాలన్నీ ఆసక్తిగా గమనిస్తున్నాయి.



## మరింత మెరుగైన సేవలు

- 77 డీడీవో కార్యాలయాలను ప్రారంభించిన పవన్

**టీ మీడియా,డిశంబర్ 4,అమరావతి బ్యూరో:**

మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ అన్నారు. అందులో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో డివిజన్ స్థాయిలో డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి చిత్తూరు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డివిజనల్? అభివృద్ధి అధికారి కార్యాలయాలను పవన్ కల్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో రాష్ట్రానికి సహాయ సహకారాలు అందుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలలో పలు సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో పలు సంస్కరణలు తీసుకొచ్చామని, ఇందులో భాగంగా రాష్ట్రంలో 77 డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసులను ప్రారంభించామన్నారు.ఈ కార్యాలయాల్లో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి డీడీఓ, డీఎల్?పీఓ, ఏపీడీ, డ్వామా ఇతర అధికారులు సేవలందిస్తారని తెలిపారు. డివిజినల్ డెవలప్మెంట్

మిగతా 3లో..

# గోడౌన్లలో గోల్‌మాల్

## సీజన్లో ఏటా రూ.150 కోట్ల అవినీతి

## మిల్లర్ల నుంచి అక్రమ వసూళ్లు

**టి మీడియా ,డిసెంబర్ 4 , ప్రత్యేక ప్రతినిధి :**

జాతీయ,రాష్ట్ర, ప్రవేట్ వేర్ హౌస్ గోడౌన్లలో తీవ్రస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా దోపిడీ జరుగుతోంది. నిజామాబాద్ జిల్లాలోని ఆరోపణలు వస్తున్నాయి. ధాన్యాన్ని ఆడించి బియ్యాన్ని వేర్ హౌస్ గోడౌన్లోడ్ తరలిస్తున్న మిల్లర్లు తీవ్ర అగచాట్లకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లోని రెండు సీజన్ లకు కలిపి మిల్లర్ల నుండి సుమారు రూ:150 కోట్ల వరకు ముక్కు పిండి వసూళ్లకు పాల్పడుతున్నారు.ఈ విషయమై ఆయా జిల్లాల్లో కలెక్టర్ ల ఆదేశాలను కూడా భే ఖాతార్ చేస్తున్నారు.



**నిజామాబాద్ జిల్లాలో....**


నిజామాబాద్ జిల్లాలో లోకేశ్వరం,ఉప్పల్వాయి, శుభోదయా వేర్ హౌస్ గోడౌన్లకు మిల్లర్లు బియ్యాన్ని తరలిస్తున్నారు. హమాలీ టెండర్లు పొందినవారు ప్రభుత్వ నిర్దేశం ప్రకారము మిల్లర్లు హమాలీ డబ్బులు చెల్లిస్తున్నప్పటికిని అదనంగా ఉప్పల్వాయిలో 7 రూపాయలు లోకేశ్వరంలో 6 రూపాయలు శుభోదయ లో 4 రూపాయలు బస్తాకు అదనంగా వసూలు చేస్తున్నారు.

**బడా మిల్లర్లు బినామీ కాంట్రాక్టర్లు**

కొందరు బడా మిల్లర్లు బినామీ కాంట్రాక్టర్ల లను ఏర్పాటు చేసుకొని నుండి వసూళ్లకు పాల్పడుతున్నారు. బినామీలు వారి వెనుక ఉన్న బడా వ్యాపారులు కుమ్మకై డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ వసూళ్లు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 150 కోట్లకు పైనే జరుగుతోందన్న విషయం వింటే ముక్కున వేలేసు కోక తప్పదు. వేర్ అస్ అసోసియేషన్ పెద్దమనుషులు బినామి కాంట్రాక్టర్ల చేత నిర్వహిస్తున్న శుభోదయ వేర్ హౌస్ ఒక్క ఏసీకే కు580 బస్తాలు కాగా ఒక్క ఏసీకే కు శుభోదయవేర్ హౌస్ లో అదనంగా 2,350 లోకేశ్వరం 3,500, ఉప్పల్వాయి వేర్ హౌస్4,000 అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారు.ఈ అక్రమ వసూళ్ల వల్ల మిల్లర్లపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. ఈ గోడౌన్లలో అదనపు వస్తువ అవకతవకలు జరగడానికి ముఖ్య కారణం గత 20 సంవత్సరాలుగా ఒకే వ్యక్తికి కాంట్రాక్టు వీటి నిర్వహణకు ఒకే అధికారి తిట్టేసి రెండు చేతుల అక్రమ అర్జున కు పాల్పడుతున్నట్టు మిల్లర్లు ఆరోపిస్తున్నారు. బడా రైస్ మిల్లర్లు మరోవైపు వేర్ హౌస్ బినామీల అక్రమాల వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నట్టు మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రోజుల తరబడి అన్లోడింగ్ చేయక..**

ఇదిలా ఉండగా హమాలీ సాకుతో రోజుల తరబడి అన్లోడింగ్ చేయకపోవడంతో రైస్ మిల్లుల నుండి బియ్యం లోడ్ తో వస్తున్న లారీలు రోజుల తరబడి వేర్ హౌస్ ముందు ఉండిపోతున్నాయి. వెంటనే అన్లోడింగ్ కాకపోవడంతో రోజుకి 1ఒక వెయ్యి రూపాయలు చొప్పున ఒక్కో లారీకి మిల్లర్లు వెయిటింగ్ చార్జెస్ కింద చెల్లించి నష్టపోవాల్సి వస్తోంది. ఒక్క లారీ ఐదు రోజుల నుండి 25 రోజుల వరకు వెయిటింగ్ లో ఉండడం వల్ల లారీల అద్దెతో పాటు అదనంగా వేలకు వేల రూపాయలు చెల్లించి తాము తీవ్రంగా నష్టపోతున్నామని మిల్లర్లు వాపోతున్నారు.



**చెల్లించాల్సిన అవసరం లేదు**

బియ్యం లోడును వేర్ హౌస్ లో దింపడానికి మిల్లర్ల హమాలీలు దింపు కున్నప్పుడు గోదాం హమాలీ లకు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టంగా ఆదేశాలు ఇచ్చి నప్పటికి ని వేర్ హౌస్ గోడౌన్లలో మిల్లర్ హమాలి రెండు రూపాయల తగ్గించి మిగతా డబ్బులు బలవంతంగా వసూళ్లకు పాల్పడుతున్నారు.

**బలవంతపు వసూళ్లకు..**

నిజామాబాద్ జిల్లాలో వేర్ హౌస్ గోడౌన్లలో ఒక్క ఏసీకే ఆరు రూపాయలు ప్రభుత్వం డబ్బులు తగ్గించగా మిగతా నాలుగు రూపాయలు చొప్పున ఒక్క ఏసీకేకు లాటింగ్ సాకుతో శుభోదయం వేర్ హౌస్ 2,320 రూపాయలు, ఉప్పల్వాయి వేర్ హౌస్ లో 4,060 రూపాయలు లోకేశ్వరంలో 3,360 రూపాయల చొప్పున బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని మిల్లర్లు గగ్గోలు పెడుతున్నారు. ఇక్కడే ఉంది కిట్టుకు అంతా కృత్రిమంగా హమాలీ హ్యాండిలింగ్ ట్రాన్స్పోర్ట్ కొరతను సృష్టించి రోజుల తరబడి బియ్యంలోడు లారీలను నిలిపివేస్తున్నారు.సీజన్ సమయాల్లో రోజుల తరబడి బియ్యం లారీలు అన్లోడింగ్ కాక కిలోమీటర్ల కొద్ది వేర్ హౌస్ గోడౌన్ల వద్ద అన్లోడింగ్ కాకపోవడంతో బియ్యం లోడుతో లారీలు నిలబడి ఉండడంతో మిల్లర్లకు అదనపు భారంతో పాటు వేర్ హౌస్ లకు బియ్యం చేరవేయడానికి లారీలు దొరకడం లేదు. కృత్రిమంగా హ్యాండ్లింగ్ ట్రాన్స్పోర్ట్ హమాలీ తోపాటు లారీలను వెయిటింగ్ లో పెట్టి మిల్లర్లలను ఇబ్బందుల గురిచేస్తూ కృత్రిమ కొరతను కలిగిస్తున్నారు. ఏ రోజుకు ఆరోజు హ్యాండ్లింగ్ ట్రాన్స్పోర్ట్ జరపకపోవడంతో మిల్లర్లకు తీవ్ర ఇబ్బందులు కలుగు తున్నాయి.బియ్యం సకాలంలో గోడౌన్లకు బియ్యం చేరకపోవడం చేరకపోవడం వల్ల మూడు నాలుగు నెలల జాప్యం జరగడంతో డబ్బు కై రాష్ట్ర ప్రభుత్వంపై అధిక వడ్డీ భారం పడుతోంది. ఈ పరిస్థితి వేర్ హౌస్ గోడౌన్ లో నిర్వాహకుల అధికారుల కాసుల కక్కుర్తి ఇందుకు ప్రధాన కారణం, మితిమీరిన రాజకీయ జోక్యంతో రెచ్చిపోతున్న బడా వ్యాపారుల బినామీలు నిర్వాహకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.గత 20 సంవత్సరాలుగా తిష్ట వేసి గోడౌన్ అధికారులు బినామీలు వారికి సహకరిస్తున్న అధికారులు రెండు చేతుల అక్రమార్చునకు పాల్పడుతున్నరూ.

**ఒక్క సీజన్ కు 6లక్షల మెట్రిక్ టన్నులు**

ధాన్యం ఒక్క సీజన్ కు సుమారుగా 6లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ జరుగుతోంది. బియ్యం13,862 ఏసీకేలు 40, 19 980 క్వింటాళ్లు కాగా ఒక్క జిల్లాలో ఒక్క సీజన్ కు సుమారుగా అక్షరాల 2,33,15,884 రూపాయలు అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారు.ఒక్క సీజన్ కు రూ: 2,33,15,884 వసూలు పాల్పడగా కరీఫ్, రబి సీజన్లకు కలిపి రూ:4,66,31,768 వసూల్ అవుతోండి. ఈ లెక్కన కేవలం ఒక్క నిజామాబాద్ జిల్లా పరిధిలో రూ: 4,66,31,768 వేర్ అస్ గోడౌన్లలో అక్రమార్కులు వసూలు చేస్తుండగా రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా ఏటా రెండు సీజన్లకు గాను ఒక 150 కోట్ల రూపాయలు దండుకుంటున్నారు.

**ఎవరి వాటా ఎంత..?**

వసూళ్లలో ఎవరి వాటా ఎంత ఉంది అన్న విషయం అధికారులు దర్యాప్తు చేస్తే బయటపడుతుంది. ఏళ్లకొద్దీ ఒకే స్థానంలో 20 సంవత్సరాలుగా తిష్ట వేసి ఉన్న అధికారులను తక్షణమే బదిలీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వేర్ హౌస్ గోదాంలలోనే ఇంత అదనపు వసూళ్లు జరిగితే దోపిడీ ఏ మేరకు సాగుతోందో ఇట్టే అర్థమవుతుంది. ఈ అవినీతి బాగోతంపై అధికారులు సమగ్ర దర్యాప్తు చేయాల్సిఉంది.

# ఎర్రబస్సు రావడమే కష్టమన్నారు

## ఇప్పుడు ఎయిర్ బస్ తీసుకొస్తున్నాం

- ఆదిలాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



**టి మీడియా ,డిసెంబర్ 4 , ఆదిలాబాద్ :**

గత రెండేళ్లుగా ఒక్క రోజూ సెలవు తీసుకోకుండా పని చేస్తున్నానని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండు సంవత్సరాల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు.

**ప్రజల దీవెన, దేవుడి సంకల్పం**

ప్రజలు తెచ్చుకున్న ప్రజాప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సంక్షేమం - అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నామని అన్నారు. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం ప్రజల దీవెన, దేవుడి సంకల్పమని పేర్కొన్నారు. వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదని, ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశామని ఆరోపించారు.

**గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించాను :**

ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో గత పదేళ్లలో అది నెరవేరలేదని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించామని, పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం పనులు ప్రారంభం అవుతాయని, ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై తాను పోరాటం ప్రారంభించానని తెలిపారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టానని గుర్తు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు త్వరలోనే మరోసారి వచ్చి పనులను సమీక్షిస్తానని అన్నారు.

**40 వేల ఉద్యోగాల భర్తీని చేపడతాం**

ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, జిల్లా నేతలంతా కలిసి వర్సిటీకి స్థలాన్ని ఎంపిక చేస్తే వెంటనే మంజూరు చేస్తామని అన్నారు. ఇంద్రవెల్లిలో నిర్మించి కుమురంభీం వర్సిటీ అని పేరు బాగుంటుందని సూచన చేస్తున్నానని, ఈ ప్రభుత్వం ఇప్పటికే 61 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని అన్నారు. త్వరలోనే మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి కార్యాచరణ చేపడతామని, ఎన్నికల ఉత్సవం పూర్తి కాగానే 40 వేల ఉద్యోగాల భర్తీని చేపడతామని హామీ ఇచ్చారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉన్నందుకే ఇవాళ రాష్ట్రం సుభిక్షంగా ఉందని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడి రికార్డు స్థాయిలో పంటలు పడుతున్నాయని వివరించారు.

**అక్రమ సొమ్ము కోసం కుటుంబంలో గొడవలు**

ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టారని ఆరోపించారు. రీడిజైనింగ్ పేరిట ప్రాజెక్టు స్థలాన్ని మార్చి ఎవరి కోసమో ఎక్కడికో తీసుకెళ్లారని, ప్రాణహిత- చేవెళ్లను పక్కకు పడేసి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని అన్నారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని విమర్శించారు. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ కుటుంబంలో గొడవలు పడుతున్నారని, ప్రజల సొమ్ము దోచుకున్న ఆ కుటుంబంలో పైసల కోసం కొట్లాట జరుగుతోందని ఎద్దేవా చేశారు. అంబేడ్కర్ ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును మళ్లీ చేపట్టి ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇస్తామని తెలిపారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును మళ్లీ తుమ్మిడిహట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇస్తామని, ఆదిలాబాద్ జిల్లాలో మూతపడిన సిమెంట్ పరిశ్రమను పునరుద్ధరించే బాధ్యత తీసుకుంటానని వెల్లడించారు.



## రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

**టి మీడియా ,డిసెంబర్ 4 ,హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు తీర్పు వెలువరించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. చట్ట ప్రకారం ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని కోర్టు తెలిపింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డు మెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 సంవత్సర జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని అన్నారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం ధర్మాసనానికి తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు పిటిషన్లపై విచారణ ముగించింది.

# కాంగ్రెస్‌ను గెలిపిస్తే అవినీతికి లైసెన్స్ ఇచ్చినట్లే

- బడుగుల లింగయ్య యాదవ్

**టి మీడియా ,డిసెంబర్ 4 , సూర్యాపేట :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా, పారిశ్రామిక వాడలకు ఇచ్చిన ప్రభుత్వ భూములను అమ్ముతూ రూ.5 లక్షల కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడుతుందని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించనున్నారని, మెజార్టీ పంచాయతీలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.345 కోట్లు గ్రామాలకు కేటాయించి గ్రామ స్వరాజ్యం తెచ్చినట్లు తెలిపారు. గ్రామాల్లో ట్రాక్టర్లు, వైకుంఠ ధామాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్లు ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో నడిపించారన్నారు.



**అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్**

నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందని, గ్రామాల్లో సెక్రటరీలు సైతం తప్పించుకుని తిరిగే పరిస్థితి నెలకొందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎంతో అనుభవం ఉందని, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం వారిని బెదిరింపులకు గురిచేస్తూ నామినేషన్ వేయకుండా అడ్డుకుంటూ డబ్బు, మద్యంతో గెలవచ్చనే భ్రమలో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలతో పాటు విద్య, వైద్యం, రోడ్లు దెబ్బతిన్నాయని, ప్రజలను పట్టించుకోవడం లేదని, రైతులకు బోనస్, గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని, కనీసం వడ్లు పండిస్తే కొనే దిక్కు లేదన్నారు. పెన్షన్లు పెంచుతామని పెంచలేదు.. విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తామని ఇవ్వలేదు.. మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వలేదు.. యువతకు ఉద్యోగాలు లేవు.. ఇలా ప్రతి రంగాన్ని నిర్వీర్యం చేసి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు.

## దోచుకో దాచుకో పంచుకో

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిందన్నారు. హైదరాబాద్‌లో పారిశ్రామిక వాడలకు ఇచ్చిన భూములను అమ్ముకునే ఆలోచన చేస్తున్నారని, ఇది రూ.5 లక్షల కోట్ల భారీ కుంభకోణం అన్నారు. దోచుకో దాచుకో పంచుకో అన్న రీతిలో కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజలు అవినీతికి లైసెన్స్ ఇచ్చినట్లేనని, ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, జానకిరామ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు..

**టి మీడియా ,డిసెంబర్ 4 ,అహ్మదాబాద్:**




సౌదీ అరేబియాలోని మదీనా నుండి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానం గురువారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. విమానానికి బాంబు బెదిరింపుసందేశం వచ్చింది. విమానంలో బాంబు తీసుకెళ్తున్నానని ఒక ప్రయాణీకుడు చెప్పాడని, విమానం మధ్యలో పేల్చివేస్తానని బెదిరించాడని తెలిసింది.ప్రోటోకాల్‌ను అనుసరించి, పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కుసమాచారం అందించాడు. భద్రతా సంస్థలను వెంటనే అప్రమత్తం చేశారు. ఆ తర్వాత విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ కోసం అహ్మదాబాద్‌కుమళ్లించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో 180 మందికి ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణీకులందరినీ సురక్షితంగా తరలించారు. బాంబు గుర్తింపు నిర్వీర్య దళం, పోలీసులు, విమానాశ్రయ భద్రతా బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించారు. అక్కడ విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు బెదిరింపులకు పాల్పడిన ప్రయాణీకుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. మరోపక్క ఇండిగో విమాన సర్వీసుల్లో తీవ్ర అంతారాయం కలిగింది. దేశవ్యాప్తంగా 180కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేసింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటం

- 7న మెదక్ లో కార్మిక ప్రదర్శన - బహిరంగ సభ
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

**టి మీడియా ,డిసెంబర్ 4 ,పటాన్ చెరు:**

కార్మికులకు వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదని, లేనిపక్షంలో కేంద్ర బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు మెదక్ పట్టణంలో డిసెంబర్ 7 నుండి 9 వరకు జరగతున్న సందర్భంగా పాశమైలారం పారిశ్రామిక వాడలో సిఐటియు ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ 2కే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు.. కిర్బీ చౌరస్తా నుండి బిపిఎల్ వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ... కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ తో కార్మికులు బానిసలుగా మారుతారని అన్నారు. కార్మికుల హక్కులపై మోడీ ప్రభుత్వం కత్తి పెట్టి సవారిచేస్తుందని అన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.




లేడిసెంబర్ 7న జరిగే కార్మిక ప్రదర్శన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, అఖిలభారత అధ్యక్షురాలు డాక్టర్ హేమలత, ప్రధాన కార్యదర్శి తపన్సేన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పాల్గొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళిక రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలను కార్మికులు ఉద్యోగులు జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, నాయకులు రాజు తలారి శ్రీనివాస్ వెంకటేష్ శేఖర్ రెడ్డి నాగరాజు నవీన్ ప్రవీణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో రైతుకు భారీ నష్టం

- 12 మేక పిల్లలు, 2 సీమ కోళ్లు మృతి

**టీ మీడియా,డిశంబర్ 4,ఎండపల్లి :**



వీధి కుక్కల జరిపిన దాడిలో ఎండపల్లి మండలంగుల్లకోట గ్రామానికి చెందినరైతు భారీనష్టాన్ని చవిచూశారు. పెంపుడు జంతువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నడు మేకల కొరకు ఏర్పాటు చేసిన షెడ్డులో కుక్కలు చొరబడి రైతుకు చెందిన1 2మేకపిల్లలు, రెండు సీమకోళ్ళు, కుక్కలదాడిలోమృతిచెందాయి.వివరాల్లోకి వెళితేగుల్లకోట గ్రామానికి చెందిన రైతు అమరగొండ దివాకర్ తన పెంపుడు జంతువులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ దాడిలో మృతి చెందిన జంతువుల మొత్తం విలువ సుమారు 1,20,000 ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల దాడితో తన కుటుంబానికి తీరని నష్టం వాటిల్లిందని దివాకర్ కన్నీరుమున్నీరయ్యారు. విషయం తెలియగానే, వెటర్నరీ డాక్టర్ మనోజ్ కుమార్, ఎ.ఎల్.ఎస్. రాజేందర్ హుటాహుటిన స్పందించి.మృతి చెందిన జంతువులకు పంచనామా నిర్వహించారు.పంచనామాలో మేక పిల్లలు,సీమ కోళ్లు కుక్కల దాడి వల్లే మృతి చెందినట్లు ధృవీకరించారు.గ్రామస్థులుమాట్లాడుతూ.గ్రామంలో కుక్కల బెడదతీవ్రంగాఉందని,ఇలాంటిసంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులుతగినచర్యలుతీసుకోని రైతు అమరగొండ దివాకర్,కు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే అందించాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.వీధి కుక్కల నియంత్రణకు తక్షణమే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేసారు

## బికేఆర్ ఫౌండేషన్‌కు ప్రజాదరణ

**టీ మీడియా, డిసెంబర్ 4,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ గణేష్ నగర్ శ్లోక స్కూల్ లో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 9వ ఉచిత వైద్య శిబిరంగణేష్ నగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు బి కే ర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి గారికి అభినందనలు తెలియజేసిన కాలనీ ప్రజలు , శ్లోక స్కూల్ యాజమాన్యం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ బికేఆర్ ఫౌండేషన్కు ప్రజల నుండి ఇంత మంచి స్పందన రావడం వారు చూపిస్తున్న ఆదరణ అభిమానులకు రుణపడి ఉంటాను .. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.. పేద మధ్యతరగతి ప్రజలు ఉంటున్న కాలనీలలో మరింత ఉచిత వైద్య సేవలు అందించడానికి మా బి కే ఆర్ ఫౌండేషన్ సిద్ధంగా ఉందన్నారుచదువుకునే విద్యార్థి విద్యార్థులకు విద్య తో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎఆర్ సాదు యాదవ్ గజా 129 డివిజన్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్ రచ్చ నాయక్ గణేష్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.



## భవిష్యత్తు పొందాలంటే మంచి చదువు తప్పనిసరి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి


**టి మీడియా ,డిసెంబర్ 4 ,మహబూబ్ నగర్ :**

గత ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా రంగం అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని తమ స్వంత నిధులతో ప్రత్యేకంగా రూపొందించిన క్యూఆర్ కోడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ మహబూబ్ నగర్ నగరంలోని ప్రభుత్వ కొన పాలమూరు, ప్రభుత్వ గాంధీ రోడ్ మరియు ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఐఐఐటి కళాశాలల్లో ప్రవేశం పొందడానికి ఇది ఒక విలువైన అవకాశమని పేర్కొన్నారు. మంచి భవిష్యత్తు ఉండాలంటే మంచి చదువు కూడా ప్రతి ఒక్క విద్యార్థికి అందాలని సూచించారు. పాఠశాల మౌలిక వసతుల నుంచి విద్యార్థుల భవిష్యత్తు సన్నాహకానికి వరకూ సమగ్ర సహాయం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమానికి ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వివిధ పాఠశాల, ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి రవాణా

- సదుపాయం కోసం వినతి..

**టీ మీడియా, డిసెంబర్ 4,బెల్లంపల్లి :**



కాల్ టెక్స్ ఏరియా రైల్వే అండర్ బ్రిడ్జి కింద నుంచి రవాణా సదుపాయం కల్పించాలని బెల్లంపల్లి కాంగ్రెస్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బెల్లంపల్లి రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గోపి కలిసి వినతి పత్రం అందజేశారు. అండర్ బిజి నుంచి బైకులు ఆటోలు వెళ్లేందుకు వీలు కల్పించాలని కోరారు. కాల్ టెక్స్ నుంచి బైపాస్ రవాణా సదుపాయం లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. రవాణా సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్, 12వ వార్డు మాజీ కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్, 10 వ వార్డు మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఎంఎ సలీ%శీ% ఉన్నారు.

# నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్

**టీ మీడియా, డిసెంబర్ 4,భీమారం :**



మంచిర్యాల జిల్లాలో సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా 3వ విడత నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం భీమారం మండలంలోనీ భీమారం, పోలంపల్లి, ఆరేపల్లి గ్రామాలకు భీమారం గ్రామపంచాయతీ, బూర్గుపల్లి, నర్సింగాపూర్ (బి) గ్రామాలకు బూర్గుపల్లి గ్రామపంచాయతీ, దాంపూర్, ధర్మారం, కాజిపల్లి గ్రామాలకు కాజిపల్లి గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఎంపీడీవో మధుసూదన్, జైపూర్ సిఐ నవీన్ లతో కలిసి సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని కోరారు.నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలన్నారు. నామినేషన్ ప్రక్రియ నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు.

## కేజీబీవీని పరిశీలించిన కలెక్టర్...

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## రిటైర్డ్ ఐపీఎస్ సతీమణి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**టి మీడియా ,డిసెంబర్ 4 , సుల్తానాబాద్ రూరల్ :**

రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఉప్పు తిరుపతి సతీమణి ఉప్పు లక్ష్మీ సర్పంచ్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని మంచరామి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఉప్పు తిరుపతి లక్ష్మి మంచారామీ గ్రామ సర్పంచ్ గా ఉప్పు లక్ష్మీ నామినేషన్ వేసేందుకు గ్రామస్తులతో కలిసి కాలినడకన కనుకులకు వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.అంతకు ముందు ఉప్పు లక్ష్మి తన అత్తగారి ఆశీర్వాదం తీసుకొని గ్రామస్తులతో కలిసి భారీ సంఖ్యలో రాలీగా నామినేషన్ కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలలో తిరిగిన అనుభవం ఉందని, అక్కడ ఉన్నటువంటి పరిస్థితులు వాతావరణం గ్రామాల అభివృద్ధి చూసి సొంత గ్రామం కూడా అభివృద్ధి చేయాలని ఆలోచనతో సర్పంచ్ గా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## మహా పడిపూజలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు

**టీ మీడియా, డిసెంబర్ 4,మేడ్చల్:**



సాయిబాబా నగర్ కృషి కాలనీ శ్రీనివాసరావు కన్నె స్వామి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ మరియు ఈ కార్యక్రమంలో విజయభాస్కర్ రెడ్డి , సత్తి రెడ్డి , గురువా రెడ్డి , గోపాల్ ముదిరాజ్ , దుర్గా రెడ్డి, ముత్యాలు, ప్రభాకర్ గారు, రాజుగ, సంతు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.




## నామినేషన్ల కేంద్రాలపై డీఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణ

**టీ మీడియా,డిశంబర్ 4, ఎండపల్లి:**

ధర్మపురి నియోజకవర్గంలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నట్లు జగిత్యాల డీఎస్పీ శ్రీ రఘు చందర్తెలిపారు. ఈనేపథ్యంలో, గురువారం ఆయన ఎండపల్లి మండలంలోని నామినేషన్ కేంద్రాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. డీఎస్పీ రఘు చందర్ ఎండపల్లిలోని నామినేషన్ కేంద్రంతోపాటు రాజారాంపల్లి లోని ఎలక్షన్ కేంద్రాలను పరిశీలించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లుఆయనవెల్లడించారు. విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి డీఎస్పీ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, ధర్మపురి సీఐ రాం నరసింహారెడ్డి, వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్, ధర్మపురి ఎస్సై-2 రవీందర్, పోలీస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు

**టీ మీడియా, డిసెంబర్ 4,లక్షెట్టిపేట :**



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలోని సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. భక్తులు గురువారం ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం 6 గంటల నుంచి మహాభిషేకం, 10 గంటలకు చాలీసా పారాయణం, 12 గంటలకు మంగళహారతి, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదానం జరిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం 6 గంటలకు దీపాలంకరణ, సంధ్య హారతి, పల్లకి సేవ, రాత్రి మండల పూజ, ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# వెయ్యి లోపే జనాభా

• 3982 బర్త్ సర్టిఫికెట్లు



**టీ మీడియా, డిసెంబర్ 4,శ్రీసత్యసాయి :**
విద్య, ఉద్యోగం, ఇతర అవసరాల కోసం జనన ధ్రువీకరణ పత్రాలు అవసరం. కొందరు తప్పుడు పత్రాలు సమర్పించి, బర్త్ సర్టిఫికెట్‌లో పుట్టిన తేదీని మార్చి ప్రయోజనాలు పొందాలని చూస్తుంటారు. ఈ తరహా అక్రమాలకు పాల్పడే వారికి కొమరేపల్లి సచివాలయం కేంద్రమైంది.
శ్రీసత్యసాయి జిల్లాలోని అగళి మండలం కొమరేపల్లిలో జనాభా 1000కి లోపే. గ్రామ సచివాలయం నుంచి 3,982 జనన ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి. అంతేకాదు మరో 129 పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సంఖ్య చూస్తేనే అక్కడ ఏం జరుగుతోందో అందరికీ అర్థమవుతోంది. అనధికారికంగా అడ్డదిడ్డంగా వేల సంఖ్యలో ధ్రువపత్రాల జారీ జరిగిందన్నది వాస్తవం. దీని వెనుక పాత్ర, సూత్రధారులు ఎవరన్నదే ఇప్పుడు అందర్నీ తొలుస్తున్న ప్రశ్న. అగళి మండలంలోని రవూడి పంచాయతీ నుంచి 2020లో కొమరేపల్లిని ప్రత్యేక పంచాయతీగా విభజించారు. అప్పటి నుంచి ఇక్కడ నలుగురు కార్యదర్శులుగా పని చేశారు. ప్రస్తుతం మధూడి పంచాయతీ కార్యదర్శి మహేశ్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఈయన సెప్టెంబరు 9న బాధ్యతలు తీసుకున్నారు. ఐడీ, పాస్‌వర్డ్ కోసం దరఖాస్తు చేసుకోగా అదే నెల 14న ఇచ్చారు. కొత్త ఐడీతో లాగిన్ అయ్యాక ఆయన ఒక జనన ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు 31 వరకు జిల్లా మొత్తం 12,507 జననాలు నమోదు కాగా కేవలం కొమరేపల్లి పంచాయతీ నుంచే వేల సంఖ్యలో జనన ధ్రువీకరణ పత్రాలు జారీ కావడం గమనార్హం. అంతకుముందు పని చేసిన కార్యదర్శి అసలు ఐడీ, లాగిన్‌ను వినియోగించలేదని చెప్పినట్లు సమాచారం. దీనిపై కొమరేపల్లి సచివాలయం ఇన్‌ఛార్జి కార్యదర్శి మహేశ్ మాట్లాడుతూ జనన ధ్రువీకరణ పత్రాలు వేల సంఖ్యలో కొమరేపల్లి సచివాలయం పేరుతో బయట వ్యక్తులు దొంగ పత్రాలు మంజూరు చేశారని, దీనిలో తన ప్రమేయం లేదని మీడియాతో తెలిపినట్లు చెప్పారు.

### అత్యధికం ఏడాదికి పైబడినవే

వినయ్‌కుమార్ గుప్తా అనే వ్యక్తి 1985లో పుట్టినట్లు కొమరేపల్లి సచివాలయం నుంచి జనన ధ్రువీకరణ పత్రం జారీ అయింది. అది నకిలీదంటూ అశీష్ గుప్తా విజయవాడలోని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టరుకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేయాలని గత నెల 27న జిల్లా వైద్యాధికారిణి ఫిరోజ్‌బేగంను ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో వైద్యశాఖ జిల్లా గణాంక అధికారి కళాధర్ ఆధ్వర్యంలో విచారణ చేయడంతో అసలు విషయం వెలుగు చూసింది. దీనిపై లోతుగా దర్యాప్తు చేస్తే మరిన్ని నిజాలు బయట పడే అవకాశం ఉంది. సాధారణంగా జనన ధ్రువీకరణ పత్రం జారీ చేయాలంటే ఇంటి వద్ద ప్రసవం జరిగి 21 రోజుల్లోపైతే స్థానికంగా ధ్రువపత్రాలు పరిశీలించి పంచాయతీ కార్యదర్శి ఇస్తారు. ఏడాదిలోపైతే ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే ధ్రువీకరణ పత్రాలన్నీ సక్రమంగా ఉంటే జారీ చేస్తారు. ఏడాది పైబడితే ఆర్‌డీఓ స్థాయి అధికారికి దరఖాస్తు చేసుకుంటే పూర్తిగా విచారించిన మీదటనే జారీకి అవకాశం ఉంటుంది. కొమరేపల్లిలో జారీ చేసినవి ఏడాదికి పైబడినవే అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# టోల్ గేట్ల వద్ద ఆగకుండానే ప్రయాణం

• కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**టి మీడియా ,డిసెంబర్ 4 ,న్యూఢిల్లీ:**
ఏడాదిలో దేశవ్యాప్తంగా సరికొత్త టోల్ వ్యవస్థఅందుబాటులోకి రానుంది. రేడియో ఫ్రీక్వెన్సీ పరికరం ద్వారా టోల్ ఫీజు వసూలుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్త వ్యవస్థ ద్వారా టోల్ గేట్ల వద్ద ఆగకుండానే ప్రయాణం కొనసాగించవచ్చని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీతెలిపారు. ఏడాదిలో దేశవ్యాప్తంగా కొత్త టోల్ వ్యవస్థ అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కొత్త వ్యవస్థను 10 చోట్ల అమలులోకి తెచ్చామని, ఏడాదిలోపు దేశవ్యాప్తంగా విస్తరిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం రూ.10 లక్షల కోట్ల విలువైన 4,500 హైవే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని గడ్కరీ అన్నారు. ఇటీవల విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భారతదేశంలోని రహదారుల అంతటా టోల్ వసూలును క్రమబద్ధీకరించడానికి ఎలక్ట్రానిక్ టోల్ చెల్లింపుల కోసం ఏకీకృత, ఇంటర్‌ఆపరబుల్ ప్లాట్‌ఫామ్ అయిన నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ప్రోగ్రామ్‌ను అభివృద్ధి చేసింది. ఎన్‌ఈటీసీ ప్రధాన అంశం ఫాస్ట్ ట్యాగ్, ఇది వాహనం విండ్‌స్క్రీన్‌కు అతికించబడిన రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ఆధారిత పరికరం. ఇది ప్లాజా వద్ద ఆగకుండా యూజర్ లింక్డ్ ఖాతా నుండి టోల్ చెల్లింపులను స్వయంచాలకంగా చేయడానికి అనుమతిస్తుంది.



## సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

• ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు

**టీ మీడియా, డిసెంబర్ 4,పెద్దపల్లి :**
సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తికి మద్దతు ధర లభిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణరావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని నిమ్మనపల్లిలో గల మహాలక్ష్మి జిన్నింగ్ మిల్లులో గురువారం సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిన్నింగ్ మిల్ యాజమాన్యంతో కలిసి ఆయన ప్రారంభించారు. రైతు కలవేన మల్లేశంకు చెందిన 27.80 క్వింటాళ్ల పత్తిని మొదట కొనుగోలు చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన ఏ-గ్రేడ్ పత్తికి క్వింటాలుకు రూ.8100 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు తెలిపారు. 8 నుండి 12 శాతం లోపు తేమ ఉండేలా పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులను కోరారు. పత్తి పంట స్థానంలో మొక్కజొన్న సాగుతో అధిక లాభాలుంటాయని రైతులు పంట మార్పిడీ పద్ధతులు పాటించాలన్నారు. అలాగే ఈ మధ్య రైతులు పొలాల్లో వరికొయ్యలను కాల్చుతున్నారని, అలా కాల్చితే భూసారం తగ్గుతుందని అన్నారు. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలించక పంటల దిగుబడి తగ్గిందన్నారు. రైతులు పంటల మార్పిడీపై దృష్టి సారించాలని సూచించారు. మొక్కజొన్న సాగుతో అధిక లాభాలు పొందవచ్చన్నారు. హైబ్రిడ్ సీడ్ మొక్క జొన్న సాగుతో ఎక్కువ దిగుబడి సాధించి లాభాలు పొందవచ్చని, ఆదిశగా రైతులు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సేంద్రియ ఎరువుల వాడకం వల్ల పంటల సాగుకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిన్నింగ్ మిల్ యజమానులు నర్సింగరావు, మంగారావు, సీసీఐ అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంబాపూర్ లో గోవర్ధన్ రెడ్డి విస్తృత ప్రచారం

**టీ మీడియా, డిసెంబర్ 4,మేడ్చల్:**



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గురువారం నాడు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తలారి దయానంద్ గెలుపు కోసం ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల కొనసాగింపుకు దయానంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ప్రచార కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## ఓటర్లకు బిందెలతో ఏరా

### -సర్పంచ్ అభ్యర్థిపై కేసు నమోదు

**టి మీడియా డిసెంబర్ 4 ,కామారెడ్డి :** సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగియడంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి సర్పంచ్ అభ్యర్థులు ఓట్ల కోసం ఎర వేస్తున్నారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కనకల్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మైలారం రవీందర్ రెడ్డి ఇత్తడి బిందెలు పంచుతూ ఓటర్లకు ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు ఎఫ్ ఎస్ టి ఇంచార్జ్ కోల రాజేశ్వర్ తాడ్వాయి పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. పోలీసులు గ్రామానికి చేరుకొని విచారించగా ఓటర్లకు పంచేందుకు 41 ఇత్తడి బిందెలు లభించినట్లు వాటిని పోలీసులు తెలిపారు. ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఎఫ్ ఎస్ టి ఇంచార్జ్ రాజేశ్వర్ ఫిర్యాదు మేరకు గ్రామానికి వెళ్లి విచారించగా ఓటర్ల కోసం ఇత్తడి బిందెలు పంపిణీ చేసేందుకు సర్పంచ్ అభ్యర్థి రవీందర్ రెడ్డి తెచ్చి పెట్టినట్లు పోలీసులు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఎవరైనా. హాలో బాలకు గురి చేస్తే ఆ పరిణామాలు ఐదు సంవత్సరాలు భరించాల్సి ఉంటుందని ఓటర్ల కు ఆయన విజ్ఞప్తి చేశారు. క్వాటర్ సీసాలకు, డబ్బులకు, విలువైన వస్తువులకు ఓటును అమ్ముకోవద్దని కోరారు. ఓటు అనేది ప్రజాస్వామ్య వ్యవస్థల్లో అత్యంత శక్తివంతమైన ఆయుధం అని దాన్ని వివేకంతో ఉపయోగించాలని హితవ్ పలికారు. ఎవరైనా సరే హోటల్ గురి చేసే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు చర్యలు చేపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ప్ర లోభాలకు గురి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ప్రస్తుతం సర్పంచ్ అభ్యర్థి రవీందర్ రెడ్డి పై ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్ఐ నరేష్ కోరారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో సర్పంచ్ అభ్యర్థులు ఓర్లను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు మద్యం తో విందులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరికొందరు తమ గుర్తుకు సంబంధించిన బహుమతులను అందించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామాల్లో సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల సందడి జోరుగా సాగుతుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఒకరి కంటే పై ఒకరు పోటీల్లో ఉన్న అభ్యర్థులు ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు పోటీ పడుతున్నారు. మరికొందరు అభ్యర్థులు నేరుగా వెళ్లకుండా తమ అనుచరుల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

# ఇంజనీరింగ్ విభాగం' ప్రక్షాళన

• ఇకపై కార్యాలయం ఆవరణలోనే కార్యకలాపాలు




**టీ మీడియా, డిసెంబర్ 4,రామగుండం:**
నగర పాలక సంస్థ కార్యాలయంలో కారణం తెలియదు కానీ కీలకమైన ఇంజనీరింగ్ విభాగం ప్రక్షాళన జరిగింది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ జే అరుణ శ్రీ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ సెక్షన్ ను గురువారం మార్పు చేశారు. నగరపాలక కార్యాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్ లో మూలన కార్యకలాపాలు సాగిస్తున్న ఇంజనీరింగ్ సెక్షన్ ను ఉన్నఫలంగా ప్రక్షాళన చేసి గతంలో సివిల్ జడ్జి కోర్టు కార్యకలాపాలు నిర్వహించిన చాంబర్లోకి తరలించారు. కాగా గత కొద్ది రోజులుగా ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లపై పలు విధాలుగా ఆరోపణలు, ఫిర్యాదులు వస్తున్నాయి. ఐతే గ్రౌండ్ ఫ్లోర్ లో ఎక్కడో మూలన ఇంజనీరింగ్ సెక్షన్ కార్యాలయం ఉన్నదనేది ఎవరికీ తెలియకుండా ఉండేది. అక్కడ కాంట్రాక్టర్లు, అధికారులకు మధ్య ప్రతి రోజూ మంతనాల వ్యవహారాలు నడుస్తాయని ఆరోపణలు వచ్చేవి. ఐతే ఆ సెక్షన్ పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించే పరిస్థితి లేకుండా ఉండేది. అలాగే ఏమైనా సమస్యలపై స్థానికులు ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడానికి కార్యాలయంకు వచ్చినా అక్కడకు వెళ్లడానికి ఇబ్బందులు పడేవారు. ఉన్నతాధికారులు సైతం ఆకస్మిక తనిఖీలకు వచ్చిన సమయాల్లో ఇంజనీరింగ్ సెక్షన్ దృష్టి లో పడకుండా ఉండేది. ఈ నేపథ్యంలో బుధవారం కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులతో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ సమీక్ష సమావేశం నిర్వహించిన మరుసటి రోజునే గురువారం ఇంజనీరింగ్ సెక్షన్ ను హఠాత్తుగా మార్పు చేశారు. కార్యాలయంలో సూపరింటెండెంట్ గది ప్రక్కన చాంబర్లోకి తరలించగా, కీలకమైన ఇంజనీరింగ్ సెక్షన్ లో ప్రక్షాళన దిశగా చేపట్టిన ఈ చర్యలతో ఇకనైనా పనితీరు మెరుగుపడుతుందని పలువురు భావిస్తున్నారు.

## మరింత మెరుగైన సేవలు

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజల అవసరాలను తీర్చగలమని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాలను సమీకృతం చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేయవచ్చన్నారు.
**వారికి 22 ఏళ్ల వరకు పదోన్నతులు లేవు :** గతంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలలో పని చేస్తున్న అధికారుల పదోన్నతులకు సంబంధించి అనేక సమస్యలు ఉండేవని, గ్రూప్-1 ద్వారా ఎంపీడీఓలుగా నియమితులైన వారు కూడా 22 ఏళ్ల వరకు పదోన్నతి లేకపోవడం, సీనియార్టీ సమస్యల కారణంగా పదోన్నతులు లేకుండా ఇబ్బందులు పడేవారన్నారు. వీటిని పరిష్కరించి సుమారు 10 వేల మందికి పైగా పదోన్నతులు కల్పించామన్నారు. జిల్లా పరిషత్ విభాగాన్ని, జిల్లా పంచాయతీ విభాగాన్ని ఏకీకృతం చేశామన్నారు. అలాగే డీపీఓ స్థాయి అధికారిని డిప్యూటీ డైరెక్టర్?గా చేశామన్నారు.

### పంచాయతీ సెక్రెటరీ పేరు మార్పు

గ్రామ స్థాయిలో 7,244 క్లస్టర్?లను రద్దు చేసి 13,350 గ్రామ పంచాయతీలను స్వయం పాలన సంస్థలుగా మార్చి, ప్రతి పంచాయతీకి ఒక పంచాయతీ సెక్రెటరీని నియమించామన్నారు. 10 వేలు జనాభా దాటిన గ్రామ పంచాయతీలకు ఒక గెజిటెడ్ ఆఫీసర్?ను పంచాయతీ డెవలప్మెంట్ అధికారిగా నియమించామన్నారు. ప్రస్తుతం ఉన్న 5 గ్రేడ్ల పంచాయతీ సెక్రెటరీలను మూడు గ్రేడ్?లుగా చేస్తూ పంచాయతీ సెక్రెటరీ పేరును పంచాయతీ అభివృద్ధి అధికారిగా మార్చామన్నారు. పంచాయతీరాజ్ సంస్థలను పటిష్టం చేయడానికి ఒక ప్రత్యేక ఐటీ వింగ్?ను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ప్రజలకు మెరుగైన సేవలను ప్రజలకు అందించడానికి అధికారులు కంకణబద్ధులై ఉండాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

### కాన్వాయ్‌ని ఆపి కర్షకుల వద్దకు

చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకుని రేణిగుంట విమానశ్రయానికి వెళ్తున్న పవన్? కల్యాణ్? తిరుపతి శివారు దామినేడు వద్ద రైతులను కలిశారు. జాతీయ రహదారి పై తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ రూపొందించిన ప్లకార్డులను చేతబట్టి వర్షంలో రైతులు ఎదురుచూస్తున్నారు. కర్షకుల వద్ద పవన్? తన కాన్వాయ్?ని ఆపి వారితో మాట్లాడారు. పవన్ వద్దకు వచ్చిన రైతులు తాము ఎదుర్కొంటున్న భూసమస్యను ఆయనకు వివరించారు. ఎస్టేట్ అబాలిషన్ యాక్ట్ కింద 1961లో ప్రభుత్వం తమ గ్రామాన్ని తీసుకుందని రైతులు పవన్?కు వివరించారు. 1962లో సర్వే చేసినప్పుడు 175 ఎకరాల భూమిని పొరబాటుగా అనాధీనంగా చూపారన్నారు. ఇనాం ఎస్టేట్ గ్రామముగా ఉన్నప్పుడు 26 కుటుంబాలకు చెందిన తాము శిస్తులు చెల్లించామని తెలిపారు. తమ అనుభవంలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని పవన్?ని కొరారు. కలెక్టర్?తో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

## స్వరాజ్ కౌశల్ కన్నుమూత



**టి మీడియా ,డిసెంబర్ 4 ,న్యూఢిల్లీ:** సీనియర్ న్యాయవాది, మిజోరం మాజీ గవర్నర్, దివంగత సుష్మా స్వరాజ్ భర్త స్వరాజ్ కౌశల్ గురువారం కన్నుమూశారు. ఆయన వయస్సు 73 ఏళ్లు. పలువురు నేతలు ఆయన అంత్యక్రియల్లో పాల్గొని నివాళి అర్పించారు. కుమార్తె, బీజేపీ ఎంపీ బన్సూరి స్వరాజ్ సోషల్ మీడియా పోస్ట్‌లో తన తండ్రికి నివాళి అర్పించారు. 'మీ ఆప్యాయత, క్రమశిక్షణ, సరళత, మీ దేశభక్తి, అపరిమితమైన ఓర్పు నా జీవితానికి వెలుగు. అవి ఎప్పటికీ మసకబారవు. మీ నిష్క్రమణ నన్నెంతో బాధిస్తున్నది. దేవుని సన్నిధిలో శాంతియుతంగా ఉన్న తల్లితో మీరు తిరిగి కలిశారని నా మనస్సు నమ్ముతున్నది' అని పేర్కొన్నారు. కాగా,1952 జూలై 12న హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్‌లో స్వరాజ్ కౌశల్ జన్మించారు. ఢిల్లీ, చండీగఢ్‌లో చదువుకున్నారు. ప్రముఖ క్రిమినల్ న్యాయవాది అయిన ఆయన 1975-77 అత్యవసర పరిస్థితి సమయంలో బరోడా డైనమైట్ కేసు విచారణలో సోషలిస్ట్ నేత జార్జ్ ఫెర్నాండెజ్ తరపున వాదించడం ద్వారా తనకంటూ ఒక పేరు తెచ్చుకున్నారు. 1986లో మిజోరం శాంతి ఒప్పందంపై సంతకం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 20 సంవత్సరాల తిరుగుబాటును ముగించారు. 1987లో మిజోరం తొలి అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. 1990-93 మధ్య మిజోరం గవర్నర్‌గా పనిచేశారు. మరోవైపు1998-2004 మధ్య హర్యానా రాష్ట్రానికి పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహించారు. హర్యానా వికాస్ పార్టీ నేత అయిన ఆయన 1998-99, 2000-2004 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. కాగా, 1975లో సుష్మాను స్వరాజ్ కౌశల్ వివాహం చేసుకున్నారు. అయితే 2019 ఆగస్ట్ 6న గుండెపోటుతో ఆమె మరణించారు. వారి ఏకైక కుమార్తె బన్సూరి స్వరాజ్. న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ లోక్‌సభ సభ్యురాలిగా ఆమె ఉన్నారు.

## హైదరాబాద్ హౌస్‌లోనే ....

# మోదీ-పుతిన్ చర్చలు..



**టి మీడియా ,డిసెంబర్ 4, న్యూఢిల్లీ:** రెండు రోజుల పర్యటన కోసం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీలోని పాలం ఎయిర్‌పోర్ట్‌లో ఆయనకు ప్రధాని నరేంద్ర మోదీ ఘన స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు శుక్రవారం భారత్-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర భేటీలో పాల్గొంటారు. ఈ సమావేశానికి హైదరాబాద్ హౌస్ (నాటి నిజాం బంగ్లా) వేదిక కానున్నది. దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఈ భవనంలో ప్రపంచ నేతలు, రాయబారులు సమావేశవుతుంటారు. ఈ భవనం ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన హైదరాబాద్ చివరి నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు చెందింది. ఈ భవనాన్ని నిజాం రాజు ఎంతో ఇష్టంగా కట్టించుకున్నారు. చరిత్రలోకి వెళ్తే.. బ్రిటీ పాలకులు తమ రాజధానిని కోల్‌కతా నుంచి ఢిల్లీకి తరలించారు. ఆ సమయంలో పలువురు రాజులు తమకు కొత్త రాజధానిలో భవనాలు ఉండాలని భావించారు. ఇందు కోసం అలీఖాన్ ప్రస్తుతం రాష్ట్రపతి భవన్ పక్క ఉన్న ప్రిన్సెస్ పార్క్ ప్రాంతంలో స్థలం కావాలని బ్రిటీష్ పాలకులను కోరారు. అయితే, ఈ అభ్యర్థనను అంగీకరించిన బ్రిటీష్ ప్రభుత్వం.. కింగ్స్ వే (రాజ్‌పథ్) చివరలో కింగ్ జార్జ్ వీ విగ్రహం చుట్టూ హైదరాబాద్, బరోడా, పాటియాలా, జైపూర్, బికనీర్ పాలకులకు భూమిని కేటాయించింది. నిజాం రాజు, బరోడడా రాజు తమ ప్యాలెస్‌ల నిర్మాణ బాధ్యతలను అప్పటి ప్రఖ్యాత ఆర్కిటెక్ట్‌గా పేరుపొందిన ఎడ్విన్ లుటియెన్స్‌కు అప్పగించారు. దాంతో ఆయన 8.2 ఎకరాల స్థలంలో హైదరాబాద్ హౌస్‌ను సీతాకోకచిలుక ఆకృతిలో నిర్మించారు. రెక్కలు పక్క రోడ్లతో కలిసిపోయేలా తీర్చిదిద్దారు. ఈ భవనం దేశ రాజధాని నగరంలో అత్యంత గొప్ప కట్టడాల్లో ఒకటిగా నిలిచింది. 1920లోనే సుమారు 2లక్షల పౌండ్ల వ్యయంతో నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం విలువ రూ.170 కోట్లు. ఈ భవనంలో తన వైభవానికి తగ్గకుండా నిజాం నవాబు కట్టించారు. ఈ భవనంలో 36 గదులు, ఆరు టైల్డ్ బాత్‌రూంలు, ప్రాంగణాలు, తోరణాలు, అద్భుతమైన మెట్ల మార్గాలు, ఫౌంటెన్స్‌తో లుటియెన్స్ నిర్మించారు. ఈ భవనంలో వైస్రాయ్ హౌస్ నుంచి కేవలం మధ్యలో ఒక గోపురం డిజైన్‌ను తీసుకున్నారు. ఈ ప్యాలెస్‌లో మహిళల కోసం 12-15 గదులతో కూడిన ఒక అంతపురం సైతం ఉండేది. 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ సంస్థానం 1948లో భారత్‌లో విలీనమైంది. ఆ తర్వాత హైదరాబాద్ నిజాం నవాబు ఎంతో ఇష్టంగా కట్టించుకున్న ఈ భవనం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. 1974లో విదేశాంగ శాఖ స్వాధీనం చేసుకొని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది. అశోక్ రోడ్‌లో ఉన్న ఈ భవనం ఆ తర్వాత ప్రధానమంత్రి అతిథి గృహంగా మారగా.. ఈ భవనం అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, యూకే ప్రధాని గోర్డాన్ బ్రౌన్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి ప్రపంచ నేతలకు ఆతిథ్యం ఇచ్చింది. తాజాగా ఈ హైదరాబాద్ హౌస్ మరోసారి వార్తలకు ఎక్కింది. రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య శుక్రవారం చర్చలు జరుగనున్నాయి.